# ఈనాడు
## తూర్పుగోదావరి

బుధవారం 11 ఏప్రిల్ 2018 16 పేజీలు


## విద్యార్థులు వ్యవస్థాపకులుగా ఎదిగేందుకు ప్రోత్సహించాలి

### జేఎన్‌టీయూకే ఇన్‌ఛార్జి వీసీ

భానుగుడి సెంటర్(కాకినాడ), న్యూస్‌టుడే: జేఎన్టీయూ, కాకినాడ ఇన్‌ఛార్జి వీసీగా బాధ్యతలు చేపట్టిన ప్రొఫెసర్ ఎస్.రామకృష్ణారావు మంగళవారం ఉదయం వర్సిటీలోని నెహ్రూ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. పలు విభాగాల డైరెక్టర్లతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏ వర్సిటీలో ప్రవేశాలు ఎక్కువశాతం జరుగుతాయో అది తనదైన ముద్ర ఏర్పరచుకుంటుందన్నారు. ముఖ్యంగా సాంకేతికతను అందిపుచ్చుకుని దానిని అవలంబించేందుకు, శిక్షణిచ్చేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. విద్యార్థులు వ్యవస్థాపకులుగా ఎదిగేందుకు ప్రోత్సహించాలన్నారు. క్రీడల్లో ఆసక్తి చూపే విద్యార్థులకు రెండు క్రెడిట్స్ అదనంగా ఇవ్వాలని, రూ.రెండు వేలు ఫెలోషిప్ ఇచ్చేలా ప్రయత్నాలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ కె.పూర్ణానందం, ఓఎస్‌డీ కేవీ రమణ, రిజిస్ట్రార్ వీవీ సుబ్బారావు, ఇంక్యుబేషన్ సెంటర్ డైరక్టర్ జేవీ ఆర్‌మూర్తి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి వీసీ రామకృష్ణారావు


# ప్రజాశక్తి
## తూర్పుగోదావరి

బుధవారం ఏప్రిల్ -11 2018 పేజీలు 12




సమావేశంలో మాట్లాడుతున్న విసి రామకృష్ణారావు

## విద్యార్థులను వ్యవస్థాపకులుగా తీర్చిదిద్దాలి

### జెఎన్‌టియుకె విసి రామకృష్ణారావు

ప్రజాశక్తి - కాకినాడ

విద్యార్థులు ఉద్యోగాల కోసం నిరీక్షించకుండా వ్యవస్థాపకులగా తయారయ్యేలా తీరిదిద్దాల్సిన భాధ్యత అధ్యాపకులపైనే ఉంటుందని జెఎన్‌టియుకె ఉపకులపతి ప్రొఫెసర్ ఎస్.రామకృష్ణారావు అన్నారు. మంగళవారం ఆయన విసిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కాన్ఫరెన్స్ హాలులో జెఎన్‌టియుకె అధికారులు, అధ్యాపకులతో ఆయన సమావేశమయ్యారు. యూనివర్సిటీ పరిపాలనా విధానంలోని విధివిధాలను తెలుసుకున్నారు. డైరెక్టర్లకు కొన్ని సలహాలు, సూచనలను అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధ్యాపకులు, డైరెక్టర్లు అంకిత భావంతో పనిచేయాలన్నారు. యూనివర్సిటీని ఉన్నతస్థానంలో నిలిపేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అలాగే ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని విద్యార్థులకు శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా థియరీలో జ్ఞానాన్ని పెంచుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించాలన్నారు. యూనివర్సిటీ చుట్టూ పచ్చని మొక్కలతో గార్డెన్‌ను పెంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ పూర్ణానందం, ఒఎస్‌డి వి.రమణ, రిజిస్ట్రార్ సుబ్బారావు, డైరెక్టర్లు, వైస్ ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు.